పేదలకు వరం సీఎంఆర్ఎఫ్

ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి

సీఎంఆర్ఎఫ్ చెక్కును అందజేస్తున్న ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి

ఆమనగల్లు, జనవరి 24: సీఎంఆర్ఎఫ్ పేదల పాలిట వరమని కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి అన్నారు. మండల పరిధిలోని మంగళపల్లి గ్రామానికి చెందిన తిప్పిరెడ్డి అఖిల్‌రెడ్డికి సీఎంఆర్ఎఫ్ కింద మంజూరైన రూ. 60వేల చెక్కును శుక్రవారం ఎమ్మెల్యే బాధితుడికి అందజేశారు. కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపీపీ అనంతరెడ్డి, మాజీ సర్పంచ్ రమణరెడ్డి ఉన్నారు.

పాఠశాలకు సౌండ్ బాక్సుల అందజేత

పాఠశాలకు సౌండ్ బాక్సులను అందజేస్తున్న దృశ్యం

కేశంపేట, జనవరి 24: మండల పరిధిలోని నిర్దవెల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు గ్రామానికి చెందిన దాత రొయ్యల జంగేశ్ తన తండ్రి తిరుపతయ్య జ్ఞాపకార్థం రూ.20వేల విలువైన సౌండ్ బాక్సులను పాఠశాల ప్రధానోపాధ్యాయుడు చంద్రశేఖర్‌రెడ్డికి అందజేశారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి దాతలు ముందుకు రావాలని కోరారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్ భాస్కర్‌గౌడ్ నాయకులు శ్రీధర్‌రెడ్డి, శ్రీశైలం, ఖాజాపాషా, జంగయ్య, ముత్యాలు, నాగరాజు, చంద్రయ్య, మల్లయ్య, తిరుపతయ్య, శ్రీణు, మహమద్ సిరాజ్, సయ్యద్ వాజిద్, ఢిల్లీ నాగేష్, మహాలింగం, బాలకిషన్, ప్రవీణ్, మోహిత్‌ఖాన్, ఉపాధ్యాయులు కరుణాకర్‌గౌడ్, విద్యార్థులు పాల్గొన్నారు.

ఘనంగా డ్రైవర్స్ డే

రోడ్డు భద్రత వారోత్సవాల్లో ర్యాలీ నిర్వహిస్తున్న సిబ్బంది

ఇబ్రహీంపట్నంరూరల్, జనవరి 24 : సమాజంలో డ్రైవర్ పాత్ర ఎంతో కీలకమైందని ఇబ్రహీంపట్నం ఆర్టీసీ డిపో మేనేజర్ వెంకటనర్సప్ప అన్నారు. నేషనల్ రోడ్డు సేఫ్టీ మంత్ కార్యక్రమంలో భాగంగా శుక్రవారం డ్రైవర్స్‌డే కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ముందుగా సిబ్బందితో డిపో నుంచి అంబేద్కర్ చౌరస్తా వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా డిపో ఆవరణలో జరిపిన ప్రమాదరహిత డ్రైవర్స్ ఆర్టీసీ ముగ్గురుకి, పీహెచ్‌బీ డ్రైవర్స్ నలుగురిని సత్కరించి నగదు అవార్డులు అందజేశారు. ఈ సందర్భంగా ఇబ్రహీంపట్నం ట్రాఫిక్ సీఐ గురునాయకుడు మాట్లాడుతూ..ప్రతి ఒక్క డ్రైవర్ ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని, క్రమశిక్షణతో బస్సులు నడపాలని సూచించారు. కార్యక్రమంలో రాజేశ్, ఏఈ అజయ్, ఎస్‌టీఐ వెంకట్‌నాయక్, ఈడబ్ల్యూబీ జంగయ్య, సూపర్‌వైజర్లు సదానందం, ఆంజనేయులు, శ్రీనివాస్ తదితరులున్నారు.

ఊరేళ్ల గ్రామాన్ని మున్సిపాలిటీలో కలుపొద్దు

డిప్యూటీ తహసీల్దార్ రాజశేఖర్‌కు వినతిపత్రాన్ని అందజేస్తున్న గ్రామస్తులు

చేవెళ్లటౌన్, జనవరి 24: ఊరేళ్ల గ్రామాన్ని మున్సిపాలిటీలో కలుపొద్దని గ్రామస్తులు ఆందోళనకు దిగారు. శుక్రవారం చేవెళ్ల మండల కేంద్రంలోని ఆర్డీవో కార్యాలయంలో డిప్యూటీ తహసీల్దార్ రాజశేఖర్‌కు వినతిపత్రాన్ని అందజేశారు. వినతి పత్రం అందజేసిన వారిలో గ్రామస్తులు ఉన్నారు.

మున్సిపాలిటీ పరిధి మర్రిపల్లి గ్రామంలో రూ.15 లక్షల నిధులతో నిర్మించిన డాక్టర్ బీఆర్ అంబేద్కర్ యువజన సంఘం భవనాన్ని శుక్రవారం స్థానిక కౌన్సిలర్ పాశం అర్చనతో కలిసి ప్రారంభిస్తున్న చైర్‌పర్సన్ పండుగల జయశ్రీ. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు పాశం దామోదర్, బ్రహ్మానందరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

- పెద్దఅంబర్‌పేట, జనవరి 24

ఆశ్రమంలో పండ్లు, బ్రెడ్లు పంపిణీ

షాద్‌నగర్‌టౌన్, జనవరి 24: జాతీయ యువజన వారోత్సవాలు పురస్కరించుకుని నెహ్రూ యువ కేంద్రం సహకారంతో షాద్‌నగర్ పట్టణ శివారులోని ఫౌండేషన్ ఫర్ చిల్డ్రన్ ఇన్ నీడ్ ఆశ్రమంలోని వృద్ధులకు జంగోనిగూడ నవతేజ యూత్ ఆధ్వర్యంలో పండ్లు, బ్రెడ్లను అందజేసినట్లు యూత్ అధ్యక్షుడు జంగ చందుయాదవ్ తెలిపారు. సోషల్ సర్వీస్ డే సందర్భంగా శుక్రవారం వృద్ధులకు పండ్లు, బ్రెడ్లను అందజేయడం జరిగిందన్నారు. స్వామి వివేకానందుడి స్ఫూర్తిని యువత ఆదర్శంగా తీసుకుని ఆయన ఆశయసాధన దిశగా పయనించాలన్నారు. సేవా కార్యక్రమాలను నిర్వహించేందుకు యువత ముందుకు రావాలని ఎఫ్‌సీఎన్ వ్యవస్థాపకులు గీతాథామస్‌రెడ్డి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నాయకులు, యూత్ సభ్యులు శ్రీశైలం, చంద్రశేఖర్, వంశీ, గోవర్ధన్, హర్ష, సాయి, ఎఫ్‌సీఎన్ సిబ్బంది పాల్గొన్నారు.

మున్సిపాలిటీ అభివృద్ధికి కృషి

ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి

సాధారణ సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి

తుర్కయాంజాల్, జనవరి 24: మున్సిపాలిటీ అభివృద్ధికి కృషి చేస్తానని ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి అన్నారు. శుక్రవారం తుర్కయాంజాల్ మున్సిపాలిటీ కౌన్సిల్ సాధారణ సమావేశం మున్సిపల్ చైర్‌పర్సన్ మల్‌రెడ్డి అనురాధా అధ్యక్షతన రాగన్నగూడలోని ఓ ఫంక్షన్ హాల్‌లో ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మున్సిపాలిటీని రూ.400 కోట్లతో అభివృద్ధి చేయనున్నట్లు తెలిపారు. ప్రతి కాలనీలో మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తామన్నారు. అభివృద్ధి కార్యక్రమాల కోసం పలు తీర్మానాలు చేశారు. అనంతరం మున్సిపాలిటీ పాలకవర్గం సభ్యుల పదవీకాలం త్వరలో ముగియనుండడంతో పాలకవర్గ సభ్యులను సన్మానించారు. సమావేశంలో తెలంగాణ రాష్ట్ర రోడ్లు అభివృద్ధి సంస్థ కార్పొరేషన్ చైర్మన్ మల్‌రెడ్డి రాంరెడ్డి, మున్సిపాలిటీ వైస్ చైర్‌పర్సన్ హరితా, కౌన్సిలర్లు కల్యాణ్‌నాయక్, అయిలయ్య, జ్యోతి, అనురాధా, మంగమ్మ, సునీల్, ధన్‌రాజ్, శ్రీలత, కవితా, మున్సిపల్ కమిషనర్ అమరేందర్‌రెడ్డి పాల్గొన్నారు.

క్రీడలకు అధిక ప్రాధాన్యం

అబ్దుల్లాపూర్‌మెట్ : క్రీడలకు అధిక ప్రాధాన్యం కల్పిస్తున్నామని ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి అన్నారు. మండలంలోని బాటసింగారం గ్రామంలో నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతిని పురస్కరించుకొని నేతాజీ యువజన సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన కబడ్డీ పోటీలను ఎమ్మెల్యే ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీఎం రేవంత్‌రెడ్డి క్రీడలకు అధిక ప్రాధాన్యం కల్పిస్తున్నారని తెలిపారు. లాజిస్టిక్ పార్కులో భూములు కోల్పోయిన రైతులకు న్యాయం చేస్తానన్నారు. కార్యక్రమంలో గడ్డిఅన్నారం వ్యవసాయ పండ్ల మార్కెట్ కమిటీ చైర్మన్ మధుసూదన్‌రెడ్డి, నాయకులు ఈసీ శేఖర్‌గౌడ్, వైస్‌చైర్మన్ చౌదరిమెట్టు భాస్కర్‌చారి, పెద్దఅంబర్‌పేట మున్సిపల్ చైర్‌పర్సన్ జయశ్రీరాజు, వైస్‌చైర్‌పర్సన్ సంపూర్ణవిజయశేఖర్‌రెడ్డి, మాజీ ఎంపీపీ రేఖమహేందర్‌గౌడ్, మాజీ జడ్పిటీసీ దేవదాస్‌గౌడ్, మాజీ ఎంపీటీసీ వెంకటేశ్, మాజీ కోఆప్షన్ సభ్యుడు ఎండీ గౌస్‌పాషా, నేతాజీ యువజన సంఘం అధ్యక్షుడు గణేశ్‌గౌడ్, ఉపాధ్యక్షుడు సాయికుమార్‌గౌడ్, ప్రధానకార్యదర్శి అభిరాంగౌడ్, కేరళ కార్యదర్శి నందురాజ్‌గౌడ్ పాల్గొన్నారు.

ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన అవసరం

చేవెళ్లటౌన్: సమావేశంలో మాట్లాడుతున్న ఏసీపీ బాలాజీ

అవగాహన కల్పిస్తున్న ట్రాఫిక్ ఎస్ఐ రవీందర్‌నాయక్

చేవెళ్లటౌన్, జనవరి 22: విద్యార్థులు ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన కలిగి ఉండాలని రాజేంద్రనగర్ ట్రాఫిక్ డివిజన్ ఏసీపీ బాలాజీ, చేవెళ్ల ట్రాఫిక్ సీఐ వెంకటేశం అన్నారు. రోడ్డు భద్రతా వారోత్సవాల్లో భాగంగా శుక్రవారం చేవెళ్ల మండల కేంద్రంలోని వివేకానంద జూనియర్, డిగ్రీ కళాశాలలో చేవెళ్ల ట్రాఫిక్ పోలీసుల ఆధ్వర్యంలో ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రోడ్డు భద్రతా నియమాలు పాటిస్తే ప్రమాదాలు అరికట్టవచ్చన్నారు. తల్లిదండ్రులు మైనర్లకు వాహనాలు ఇస్తే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ పోలీస్ సిబ్బంది, కళాశాలల అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన

కొందుర్గు : మండలంలోని కస్తూర్బాగాంధీ బాలికల విద్యాలయంలో ట్రాఫిక్ నిబంధనలపై పోలీసులు అవగాహన కల్పించారు. రోడ్డు భద్రతా వారోత్సవాల్లో భాగంగా శుక్రవారం కేజీబీవీలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ట్రాఫిక్ ఎస్ఐ రవీందర్‌నాయక్ మాట్లాడుతూ.. విద్యార్థులు తమ తల్లిదండ్రులకు ట్రాఫిక్‌పై అవగాహన పెంపొందించాలన్నారు. అనంతరం ట్రాఫిక్ పోలీసులు విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ నిస్సి, ఉపాధ్యాయులు, విద్యార్థులు, ట్రాఫిక్ పోలీసులు పాల్గొన్నారు.

పంచాయతీ కార్మికుడిపై కాంగ్రెస్ కార్యకర్త దాడి

కేశంపేట, జనవరి 24: పంచాయతీ ట్రాక్టర్ బ్యాటరీని తీసుకెళ్లి తన డీసీఎంకు అమర్చుకోవడమేగాకుండా పంచాయతీ కార్మికుడిపై దాడి చేసిన ఘటనలో కాంగ్రెస్ కార్యకర్తపై కేశంపేట పోలీసులు శుక్రవారం కేసు నమోదు చేశారు. బాధితుడి, పోలీసుల కథనం ప్రకారం.. మండల పరిధిలోని చింతకుంటపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ కార్యకర్త జంగయ్య రాత్రి సమయంలో పంచాయతీకి సంబంధించిన ట్రాక్టర్ బ్యాటరీని తీసుకెళ్లి తన డీసీఎంకు అమర్చుకున్నాడన్నారు. మరుసటి రోజు గ్రామంలో చెత్తను సేకరించేందుకు ట్రాక్టర్ స్టార్ట్ కాకపోవడంతో డ్రైవర్ రాములు ట్రాక్టర్‌లో ఏమైనా సాంకేతిక సమస్య తలెత్తిందా? అని పరిశీలించగా ట్రాక్టర్ బ్యాటరీ మారినట్లు గుర్తించాడని, ఈ విషయాన్ని గ్రామ కార్యదర్శికి చెప్పాడన్నారు. జంగయ్య బ్యాటరీని తీసుకెళుతున్నప్పుడు రాములు భార్య చూసిందని, ఈ విషయంలో అతడిని నిలదీయడంతో కొత్త బ్యాటరీ ఇప్పిస్తానని ఒప్పుకున్నట్లు పేర్కొన్నారు. ఇది అది మనస్సులో పెట్టుకొన్న జంగయ్య ట్రాక్టర్ డ్రైవర్ రాములుపై దాడి చేశాడని, బాధితుడి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

పాఠశాలల్లో కొనసాగుతున్న ఆటల పోటీలు

ఆటల పోటీల్లో పాల్గొన్న విద్యార్థులు

కేశంపేట, జనవరి 24: గణతంత్ర వేడుకలను పురస్కరించుకొని మండలంలోని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లోని విద్యార్థులకు ఆటల పోటీలు నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా కేశంపేట మండల కేంద్రంతోపాటు మండలంలోని లేమామిడి, పాపిరెడ్డిగూడ, కాకునూరు, వేముల్‌నర్వ, ఇప్పలపల్లి, కొండారెడ్డిపల్లి, కొత్తపేట, నిర్దవెల్లి, సంగెం, ఎక్లాస్‌ఖాన్‌పేట గ్రామాల్లోని ప్రాథమిక, ప్రాథమికోన్నత, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల్లోని విద్యార్థులకు కబడ్డీ, ఖోఖో, రన్నింగ్, లాంగ్‌జంప్, హైజంప్, తదితర పోటీలను నిర్వహించారు. ఆయా పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు గణతంత్ర దినోత్సవం రోజున బహుమతులు అందజేయనున్నట్లు ఉపాధ్యాయులు తెలిపారు.

కొనసాగుతున్న భూ బాధితుల దీక్ష

చేవెళ్ల రూరల్, జనవరి 24 : శంకర్‌పల్లి మండల పరిధి కొండకల్, వెలిమెల శివారులోని లంబాడ గిరిజనులు భూ ఆక్రమణలపై వారు చేపట్టిన రిలే నిరాహార దీక్ష శుక్రవారం14వ రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. పలు రియల్ ఎస్టేట్ కంపెనీల వారు తమకు సంబంధించిన 80 ఎకరాల భూములు తమ వద్ద నుంచి తీసుకున్నారని, భూములు మాకు ఇచ్చేంతవరకు మా దీక్షలు ఆపమన్నారు. ప్రభుత్వం మాకు సహకరించి న్యాయం చేయాలని వారు వేడుకున్నారు. లేదంటే న్యాయం జరిగేవరకు ఎంతవరకు వెళ్లడానికై తాము సిద్ధంగా ఉన్నామని అన్నారు. పి.లక్ష్మణ్, రవి, శంకర్, బాబు, లక్ష్మణ్, చందర్, రెడ్డి,, గోపి, సోనిబాయి, తులసి, గోమా, మున్న, శంకరమ్మ, మాణెమ్మ, పి.కవిత, కొండకల్ మాజీ వార్డు సభ్యుడు, బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు మర్రివాగు రాజు, తండా వాసులు, తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి ఆర్థికసాయం

అబ్దుల్లాపూర్‌మెట్ : మండలంలోని లష్కర్‌గూడ గ్రామ మాజీ ఎంపీటీసీ సాయికుమార్ సీక సాయి ఫౌండేషన్ ద్వారా గ్రామంలో అనారోగ్య సమస్యలతో బాధపడుతున్న పలు కుటుంబాలకు శుక్రవారం రూ. 45వేల ఆర్థిక సాయాన్ని అందజేశారు. అనంతరం ఆలేటి వరల్డ్ ఆశ్రమంలో అనాథలకు పండ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షుడు మల్లేశ్‌యాదవ్, మాజీ వార్డుసభ్యులు కృష్ణయాదవ్, శ్రీకాంత్, బీఆర్ఎస్ నాయకులు జంగం, ఎండీ హుస్సేన్, రవి, లింగంగౌడ్, శ్రీకాంత్, శేఖర్, భాస్కర్‌రెడ్డి, రాజుయాదవ్, భగత్, జగన్, మహేందర్, శంకర్, బన్ని ఉన్నారు.

యువతి అదృశ్యం

హయత్‌నగర్, జనవరి 24 : ఓ యువతి అదృశ్యమైన ఘటన హయత్‌నగర్ పీఎస్ పరిధిలో శుక్రవారం చోటుచేసుకున్నది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం..హయత్‌నగర్‌లోని బొమ్మలగుడి, రాజరాజేశ్వరి కాలనీలో నివాసముంటున్న ఉడుగు మల్సూర్ దంపతులకు ఇద్దరు కుమారులు, కూతురు ఉన్నారు. కూతురు ఉడుగు శైలు టైలరింగ్ పనులు చేస్తుంది. 16న ఉదయం 11 గంటలకు వెళ్లి సాయంత్రానికి తిరిగి రాలేదు. కుటుంబసభ్యులు శైలు ఆచూకీ కోసం షాపు వద్దకు వెళ్లగా అది మూసి ఉన్నది. కూతురు సెల్‌కు ఫోన్ చేయగా గుర్తుపట్టి స్విచ్ఛాఫ్ పెట్టింది. ఆందోళనకు గురైన కుటుంబ సభ్యులు ఆచూకీ కోసం చుట్టుపక్కల, బంధువుల వద్ద వెతికినా దొరకలేదు. తండ్రి మల్సూర్ ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

రైతు భరోసాకు దరఖాస్తుల స్వీకరణ

చేవెళ్లటౌన్, జనవరి 24: రైతు భరోసా కోసం దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు చేవెళ్ల వ్యవసాయ శాఖ అధికారి శంకర్ లాల్, ఏఈవో బాల కోటేశ్వర్‌రావు తెలిపారు. ఈ సందర్భంగా వారు విలేకరులతో మాట్లాడుతూ రైతు భరోసా పథకం కోసం 1-1-2025 నాటికి కొత్తగా పట్టా పాస్‌బుక్ వచ్చిన రైతులు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ఇందుకోసం పాస్ పుస్తకం, ఆధార్ కార్డు, బ్యాంక్ సేవింగ్ ఖాతా జిరాక్స్‌లను క్లస్టర్ అధికారి, వ్యవసాయ శాఖ విస్తీర్ణ అధికారికి ఇవ్వాలని సూచించారు.

ఉరేసుకొని వ్యక్తి ఆత్మహత్య

నందిగామ, జనవరి 24 : ఇంట్లో ఉరేసుకొని వ్యక్తి ఆత్మహత్య చేసుకున్న ఘటన నందిగామ మండల నర్సప్పగూడ గ్రామంలో గురువారం అర్ధరాత్రి చోటు చేసుకుంది. కుటుంబ సభ్యులు, పోలీసుల కథనం ప్రకారం నర్సప్పగూడ గ్రామానికి చెందిన కుమార్(32) ఇటీవల గ్రామంలో ఇంటిని నిర్మించుకుని తన కుటుంబంతో నివాసం ఉంటున్నారు. కొన్ని రోజులుగా కుమార్ నిర్మించుకున్న ఇల్లు తమ పట్టా పొలంలో ఉందని, ఆ ఇంటిని కూల్చివేస్తామని అదే గ్రామానికి చెందిన మంగలి నందమయ్య, మంగలి రాజు, మంగలి కుమార్, మంగలి లింగం, మంగలి రవి, మంగలి అనిల్ నిత్యం బెదిరించేవారు. గతంలో వేరొక చోట అంకం కుమార్ నిర్మించుకున్న ఇంటిని మంగలి నందమయ్యతో పాటు ఆయన కుమారులు కూల్చివేశారని, ఇప్పుడు ఉన్న ఇంటిని సైతం కూల్చి వేస్తామని బెదిరించడంతో ఆ వేధింపులు భరించలేక తన భర్త కుమార్ ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడని మృతుడి భార్య తేజస్వీని పోలీసులకు ఫిర్యాదు చేసింది. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఏఎస్ఐ కృష్ణకుమార్ తెలిపారు.

విరాళం అందజేత

మాడ్గుల, జనవరి 24: మండల పరిధిలోని నల్లచెరువు గ్రామంలో ఉన్న శ్రీ ఆంజనేయ స్వామి దేవాలయ నిర్మాణం ఖర్చుల నిమిత్తం మండలంలోని ఇర్విన్ గ్రామానికి చెందిన మల్లేశ్ రూ.11 వేలు , నల్లచెరువు గ్రామానికి చెందిన వరికుప్ప ఈదయ్య రూ.11వేలు ఆలయ కమిటీ సభ్యులకు శుక్రవారం విరాళం అందజేశారు. అనంతరం వారిని కమిటీ సభ్యులు సన్మానించారు. కార్యక్రమంలోని రెడ్డి వెంకట్‌రెడ్డి, వెంకటేశ్, రెడ్డి తిరుపతిరెడ్డి, శేఖర్, రాములు, మహేశ్, శివశంకర్, శివ స్వాములు రమేశ్, శివ, శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు.

ముడిమ్యాల్‌లో సీసీ రోడ్డు పనులకు శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే కాలె యాదయ్య

రోడ్డు నిర్మాణ పనుల్లో నాణ్యత పాటించాలి

ఎమ్మెల్యే కాలె యాదయ్య

చేవెళ్ల రూరల్, జనవరి 24 : రోడ్డు నిర్మాణ పనుల్లో నాణ్యతాప్రమాణాలు పాటించాలని ఎమ్మెల్యే కాలె యాదయ్య అన్నారు. శుక్రవారం చేవెళ్ల మండల పరిధిలోని పల్గుట్టలో రూ.10 లక్షలు, ముడిమ్యాల్ గ్రామంలో రూ.15 లక్షలు, కుమ్మెర గ్రామంలో రూ.10 లక్షల నిధులతో సీసీ రోడ్డు నిర్మాణం, అదేవిధంగా శంకర్‌పల్లి మున్సిపల్ పరిధిలో రూ.14 కోట్ల 70 లక్షలతో నిర్మించిన సీసీ రోడ్ల పనుల ప్రారంభోత్సవాలకు ఎమ్మెల్యే కాలె యాదయ్య ముఖ్యఅతిథిగా హాజరై శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రామీణ రోడ్ల అభివృద్ధికి కృషి చేస్తున్నామన్నారు. కార్యక్రమంలో గ్రంథాలయ సంస్థ జిల్లా చైర్మన్ మధుసూదన్‌రెడ్డి, రాష్ట్ర పొల్యూషన్ కంట్రోల్ బోర్డు సభ్యుడు సత్యనారాయణరెడ్డి, శంకర్‌పల్లి మున్సిపల్ చైరపర్సన్ సాత విజయలక్ష్మిప్రవీణ్ కుమార్, ముడిమ్యాల్ పీఏసీఎస్ చైర్మన్ ప్రతాప్‌రెడ్డి, చేవెళ్ల వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పెంటయ్యగౌడ్, ఎంపీడీవో హిమబిందు, ఎంఈవో పురందాస్, ముడిమ్యాల్ పంచాయతీ కార్యదర్శి షామీన్ సుల్తానా, పీఏసీఎస్ డైరెక్టర్ నరేందర్, పార్టీ మండలాధ్యక్షుడు వీరేందర్‌రెడ్డి, మాజీ సర్పంచ్ పి.ప్రభాకర్, నాయకులు కృష్ణారెడ్డి, జనార్దన్‌రెడ్డి, రాములు పాల్గొన్నారు.

కబ్జా చేసిన స్థలంలో ప్రహరీని కూల్చివేస్తున్న మున్సిపల్ అధికారులు

ప్రభుత్వ స్థలాలు కబ్జా చేస్తే క్రిమినల్ కేసులు

ఆదిబట్ల మున్సిపల్ కమిషనర్ బాలకృష్ణ కబ్జా చేసిన ప్రహరీని కూల్చిన మున్సిపల్ అధికారులు

ఆదిబట్ల, జనవరి 24: 'కబ్జా చేసి.. నిర్మాణాలు చేపట్టి'.. అనే కథనం శుక్రవారం నమస్తే తెలంగాణలో ప్రచురితం కావడంతో ఆదిబట్ల మున్సిపల్ అధికారులు స్పందించారు. మున్సిపల్ పరిధిలోని ఇందిరమ్మ కాలనీలో ప్రజల అవసరాల నిమిత్తం మున్సిపల్ అధికారులు 150 గజాల స్థలంలో కాలనీ వాసులకు తాగునీటి సరఫరా కోసం వాటర్ ట్యాంకులను ఏర్పాటు చేశారు. ఓ రియల్ ఎస్టేట్ వ్యాపారి రియల్ ఎస్టేట్ కార్యాలయం చుట్టూ ప్రభుత్వ స్థలంలో 50 గజాల స్థలాన్ని కబ్జా చేసి ప్రహరీని నిర్మించాడు. దీంతో నమస్తే తెలంగాణలో కబ్జాపై వచ్చిన కథనానికి మున్సిపల్ అధికారులు ప్రహరీని కూల్చి వేశారు.

కబ్జా చేస్తే కూల్చివేస్తాం

ఆదిబట్ల మున్సిపాలిటీ పరిధిలోని ప్రభుత్వ స్థలాల జోలికి వచ్చి కబ్జా చేయాలని చూస్తే క్రిమినల్ కేసులు నమోదు చేసి కట్టడాలు కూల్చి వేస్తామని కమిషనర్ హెచ్చరించారు. త్వరలోనే ప్రభుత్వ స్థలాలు, పార్కుల్లో మున్సిపాలిటీ బోర్డులు ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు.

మున్సిపల్ అభివృద్ధికి కృషి

మున్సిపల్ పాలకవర్గం వీడ్కోలు సమావేశంలో చైర్‌పర్సన్ స్రవంతి

వీడ్కోలు సమావేశంలో చైర్‌పర్సన్ స్రవంతిని సన్మానిస్తున్న కమిషనర్

ఇబ్రహీంపట్నంరూరల్, జనవరి 24 : ఐదేండ్లలో ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీ అభివృద్ధికి గత ప్రభుత్వం ద్వారా అధిక నిధులు తీసుకువచ్చి మౌలిక సదుపాయాల కల్పనకు కృషిచేసినట్లు మున్సిపల్ చైర్‌పర్సన్ కప్పరి స్రవంతి అన్నారు. మున్సిపల్ పాలకవర్గం పదవీకాలం శనివారంతో ముగియనున్నందున శుక్రవారం మున్సిపల్ కార్యాలయంలో చైర్‌పర్సన్, వైస్‌చైర్మన్, కౌన్సిలర్లకు మున్సిపల్ అధికారులు వీడ్కోలు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పాలకవర్గాన్ని అధికారులు సత్కరించారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ రవీంద్రసాగర్, కౌన్సిలర్లు, కోఆప్షన్ సభ్యులు పాల్గొన్నారు.

చదువుతోనే ఉజ్వల భవిత

నూతన వాటర్‌ప్లాంట్‌ను ప్రారంభిస్తున్న బ్యాంక్ అధికారులు

షాద్‌నగర్‌టౌన్, జనవరి 24: షాద్‌నగర్ మున్సిపాలిటీ 16వ వార్డు క్రిస్టియన్‌కాలనీలోని ప్రభుత్వ పాఠశాల(చిన్న కుంటబడి)లో ఐడీబీఐ బ్యాంక్ మేనేజర్ కవిత, ఆర్‌వో ప్రియాంక సీఎస్ఆర్ నిధులతో ఆర్వో వాటర్‌ప్లాంట్ ఏర్పాటు చేయడంతో పాటు నూతన కంప్యూటర్‌ను అందజేయడం అభినందనీయమని షాద్‌నగర్ మున్సిపల్ వైస్ చైర్మన్ ఎంఎస్ నటరాజ్, కో-ఆప్షన్ సభ్యుడు ఒగ్గు కిషోర్ అన్నారు. శుక్రవారం పాఠశాలలో వాటర్‌ప్లాంట్ ప్రారంభించిన సందర్భంగా మాట్లాడారు. ప్రభుత్వ పాఠశాల అభివృద్ధిలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలన్నారు. చదువుతోనే ఉజ్వల భవిష్యత్ ఉంటుందని, విద్యార్థులు క్రమశిక్షణతో చదువుకోవాలన్నారు. కార్యక్రమంలో ఎంఈవో మనోహర్, ప్రిన్సిపాల్, టీకారాం, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

కొనసాగుతున్న గుర్రంపీరు జాతర

కొందుర్గు, జనవరి 24: చౌదరిగూడ మండల పరిధిలోని గుర్రంపల్లి గ్రామ శివారులోని గుర్రంపీరు జాతర కొనసాగుతుంది. ఈ సందర్భంగా గుర్రంపీరుకు భక్తులు గంధాన్ని సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. కోరిన కోర్కెలు తీర్చే కొంగుబంగారంగా గుర్రంపీరు వెలుగొందుతుందని, చిన్నారులను గుర్రంపీరు చుట్టూ తిప్పితే రోగాలు నయం అవుతాయన్నది భక్తుల ప్రగాఢ విశ్వాసం. గుర్రంపీరు జాతరకు రంగారెడ్డి, వికారాబాద్ జిల్లాలతోపాటు పాలమూరు, ఆంధ్రప్రదేశ్, కర్ణాటక వంటి రాష్ట్రాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో వస్తుంటారు.